ప్రజాశక్తి

బుధవారం 24 ఏప్రిల్ 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బిజెపితో రాజ్యాంగానికి ప్రమాదం

మత సామరస్యం కోసం నిలబడేది 'సిపిఎం'
సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ గపూర్

మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ. గపూర్

ప్రజాశక్తి–నెల్లూరు
కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చివేసి కాషాయీకరణ చేస్తుందని, రాజ్యాంగంలోని సెక్యూలర్ విధానాలను కాపాడుకోవాలంటూ ఇండియా బ్లాక్ అభ్యర్థులను తప్పనిసరిగా ఈ ఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంఎల్ఎ ఎంఎ.గపూర్ అన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్, సిపిఐ, ఆమ్ ఆద్మీ, విసికె పార్టీలు బలపరిచిన సిపిఐ(ఎం) అభ్యర్థి మూలం రమేష్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నెల్లూరు నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన ఎబిఎం కాంపౌండ్ నుంచి విఆర్‌సి సెంటర్ వరకు సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు,అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంఎల్‌ఏ ఎం.ఎ గపూర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ బిజెపి విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పోరాటం చేస్తుందని, మతసామరస్యం కోసం నిలబడుతుందన్నారు.అనేక సంస్కృతులు ఉండే దేశంలో బిజెపి అధికారం కోసం చిచ్చుపెట్టి, అన్నదమ్ముల మధ్య తగాదాలు పెట్టి రాజకీయ లబ్ధిపొందాలని కుట్రలు పన్నుతుందన్నారు. ఇండియా ఫోరమ్ గెలుపుతోనే బిజెపి దుర్మార్గపు పాలనను సమాధి కట్టగలన్నారు. నగర నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి సిపిఎం అభ్యర్థిగా మూలం రమేష్ నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమాన్ని ఒక్క సారి పరిశీలిస్తే ధర్మపోరాటానికి శంఖారావం ఊదుతున్నట్లు ఉందన్నారు. వాస్తవానికి మనం చేస్తున్నది ధర్మ పోరాటమని, దేశంలో బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉందని, తిరిగి మరలా ఐదేళ్ళ పాలన కావాలని ప్రజలను అడుగుతున్నారన్నారు. మత విద్వేషాలను రెచ్చగొడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడీ రూపంలో చూస్తున్నామన్నారు. బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. బిజెపికి చెందిన వారు ఎవరైనా ఉంటే ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలంటూ బహిరంగంగా సవాల్ ▶ 2లో

నగదు, మద్యం అక్రమ రవాణాపై పటిష్ట నిఘా

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు
సార్వత్రికల ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం అక్రమ రవాణాపై ప్రత్యేక దష్టి సారించి కట్టడి చేయాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఎన్నికల సందర్భంగా జిల్లాలో మద్యం, నగదు అక్రమ రవాణా జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో మద్యం సరఫరాను అరికట్టడానికి అక్రమ మద్యం డంప్‌లపై ప్రత్యేక దష్టిసారించాలన్నారు. ఎస్‌ఇబి అధికారులు మద్యం షాపుల విక్రయాలపై నిఘా ▶ 2లో

రూ.3.81లక్షల నగదు స్వాధీనం

ఎస్‌పి ఆరీఫ్

ప్రజాశక్తి-నెల్లూరు :
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తగిన రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న చిన్నబజార్ పరిధిలో రూ.2,00,000/-, సం తపేట పరిధిలో రూ. 1, 16,510/-, దుత్తలూరు పరిధిలో రూ.65,000/- నగదు మొత్తం రూ. 3.81.510లు స్వాధీనం చేసుకున్నా మన్నారు. జలదంకి పరిధిలో పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించి నలుగురుని ▶ 2లో

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి ▶ 3లో

డిగ్రీ పరీక్షల్లో ఏడుగురు డిబార్ ▶ 3లో

మలేరియా నివారణపై అవగాహన ▶ 8లో

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న బుర్రా మధుసూదన్ యాదవ్

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు తొమ్మిదవ సచివాలయం 14వ వార్డు శ్రీరామ కాలనీలో జరిగిన ఎన్నికల ప్రచారంలో వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఎంఎల్ఎ అభ్యర్థిగా తనను, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయ్ సాయి రెడ్డిని ఆదరించాలని కోరారు. పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, సచివాలయం కన్వీనర్లు సాదు మాధవ, షేక్ మహబూబ్ బాషా, వెలిచెర్ల రమాదేవి, దేవరకొండ ఆదిలక్ష్మి, వైఎస్ఆర్‌సిపి నేతలు గణేష్ గంగిరెడ్డి, మూసంగి వెంకట స్వామి , రేణమాల అయ్యన్న, తానికొండ శ్రీను, షేక్ కరీమునిషా, దాసరి బాలాజీ, షేక్ అల్లావుద్దీన్,దార్ల రాయుడు, తానికొండ రవి, షేక్ మున్నా, మొగల్ షరీఫ్ బేగ్, శ్యామల శ్యాము, రావినూతల రవి,ప్రసన్నకుమారి ఉన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రచారం చేస్తున్న పొంగూరు రమాదేవి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ
మాజీ మంత్రి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి సిటీ నియోజకవర్గంలోని 48వ డివిజన్ మహాలక్ష్మమ్మ విగ్నేష్ పురం 3 డివిజన్ సింహపురి కాలనీ, తదితర ప్రాంతాలలో మంగళవారం ఎంపి, ఎంఎల్‌ఎ ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పొంగూరు నారాయణ మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. కరపత్రాలను పంపిణీ చేసి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. వారి సమస్యలను అడిగి ▶ 2లో

ఐదోరోజు అదే జోరు..!

సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో ఐదో రోజు ఐదే జోరు కనిపించింది. మంగళవారం జిల్లా వ్యాపితంగా సిపిఎం, వైసిపి, కాంగ్రెస్, టిడిపి, ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఎంపి స్థానానికి ఐదుమంది అభ్యర్థులు 5 సెట్లు దాఖలు చేశారు. అసెంబ్లీ స్థానానికి 36 మంది, 44 సెట్లు వేశారు. సిపిఎం అభ్యర్థి మూలం రమేష్, వైసిపి ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, టిడిపి అభ్యర్థి ఇంటూరు నాగేశ్వరరావు నామినేషన్లు వేసినవారిలో ఉన్నారు.

- 41మంది, 49 సెట్లు దాఖలు
- ఇండియా ఫ్రంట్ అభ్యర్థి భారీ ర్యాలీ
- వైసిపి నుంచి సాయిరెడ్డి
- భారీగా ఇండిపెండెంట్లు నామినేషన్లు

వైసిపి నెల్లూరు ఎంపి అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న విజయసాయిరెడ్డి

కందుకూరులో టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు నామినేషన్ వేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి
నెల్లూరు పార్లమెంటు స్థానానికి వైసిపి అభ్యర్థిగా వేణుంబాక విజయ సాయిరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. రాముర్తినగర్‌లోని ఆయన కార్యాలయం నుంచి భారీగా వాహనాల్లో కలెక్టరేట్‌కు వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. నెల్లూరు నగరం నుంచి ఇండియా ఫ్రంట్ నుండి సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో నామినేషన్ వేశారు ఎబిఎం కాంపౌండ్ నుంచి విఆర్‌సి వరకు భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఈ ప్రాంతమంతా ఎర్రబా రింది. జిల్లా వ్యాపితంగా తరలి వచ్చిన సిపిఎం శ్రేణులు ఎండను లెక్కలచేయకుండా భారీ ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు ఎంపి అభ్యర్థిగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా వేణుంబాక సునంద రెడ్డి, కనకాల పెంచలనాయుడు , భారతీయ చైతన్య యువజన పార్టీ తరుపున నక్కా దినేష్, ఇండిపెంనేషన్ పత్రాలను నెల్లూరు పార్ల మెంట్ రిటర్నింగ్ ▶ 2లో

ఐదోరోజు అదే జోరు..!

మొదటి పేజీ తరువాయి

అధికారి హరి నారాయణన్ కు అంద జేశారు. కందుకూరు అసెంబ్లీ నియోజక˘వర్గం నుంచి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గౌస్ మొహిద్దిన్, తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా ఇంటూరి నాగేశ్వర రావు, ఇంటూరి సౌజన్య నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి విద్యాధరికి అందజేశారు. ఆత్మకూరు అసెంబ్లీ నియోజ కవర్గం నుంచి సమాజ్ వాది పార్టీ అభ్యర్థిగా రామిశెట్టి వెంకటేశ్వర్లు, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా టి కష్ణ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి మధులతకు అందజేశారు. నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తరపున మరో సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి మలోలకు అందించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షేక్ ఫయాజ్, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా శ్రీరాములు నామినేషన్ పత్రాలను అందజేశారు. కొందరు అభ్యర్థులు రెండో సెట్ దాఖలు చేశారు. , ఇండిపెండెంట్ అభ్యర్థులుగా అవధానం సత్య సాయి, దాసరి గౌతమ్, వేలూరు రంగారావు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి వికాస్ కు అందజేశారు. సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులుగా ప్రసాద్, బిరదవోలు మస్తానయ్య నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసుకు అందజేశారు.ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సోము అనిల్ కుమార్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ప్రేమ్ కుమార్ కు అందజేశారు. కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా కిడింపాటి అనిల్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి సేదు మాధవన్ కు అందించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు, ఇతర పార్టీల అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. జిల్లా వ్యాపితంగా పార్లమెంట్‌కు ఐదు మంది ఐదు నామినేషన్లు, అసెంబ్లీకి 36 మంది 41 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు

నగదు, మద్యం అక్రమ రవాణాపై పటిష్ట నిఘా

మొదటి పేజీ తరువాయి

పెంచాలన్నారు. ఎన్నికల సందర్భంగా నగదు, మద్యం అక్రమ రవాణా జరగకుండా బస్టాండ్ లవద్ద ,రైల్వే స్టేషన్ లవద్ద తనిఖీలు చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు. ఆర్‌టిసి కొరియర్ల పై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలన్నారు. జిల్లాలో నిత్యావసర వస్తువుల బల్క్ లావాదేవీల పై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు.ఎస్పి ఆరిఫ్ హఫీస్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద ఎస్.ఎస్.టి టీమ్ లు విస్తతంగా తనిఖీలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారిపై ప్రయాణించే ప్రతి వాహనాన్ని తనిఖీలు చేయాలన్నారు. ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా, ఏ ఎస్పి సిహెచ్ సౌజన్య, జిల్లా రవాణా శాఖ అధికారి చంద్ర, ఎక్సైజ్ శాఖ ఇ .ఎస్ కె. నాగ మల్లేశ్వరరెడ్డి, సెబ్ అధికారి బాబు శ్రీధర్, జి.ఎస్.టి జాయింట్ కమిషనర్ రవీంద్రనాథ్, ఇ.వి.ఎం నోడల్ ఆఫీసర్ విద్యాసాగర్, ఎల్.డి. ఎం.ప్రదీప్ కుమార్ ఉన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

మొదటి పేజీ తరువాయి

తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో నారాయణ, విపిఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అనంతరం రమాదేవి మీడియాతో మాట్లాడారు. నిరుపేదల నివసించే ప్రాంతాల్లో ప్రచారం చేసినట్లు తెలిపారు. నారాయణ మంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి పర్యటనకు వచ్చారని ఇక్కడ రోడ్లు లేవు అని సమస్య తెలిపిన వెంటనే 24 గంటల్లో ఎంతో నాణ్యత ప్రమాణాలతో రోడ్డు వేయించారనిప్రజలు తెలుపు తున్నారన్నారు. మా కోసం నగర అభివద్ధి కోసం... నారాయణ రావాలి, కావాలి, మేము గెలిపించుకుంటామని ప్రజలు తమకు భరోసా ఇస్తున్నారనారని తెలిపారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీకి భాగంగా సూపర్ సిక్స్ గ్యారంటీలు ప్రజల్లో బలంగా పాతుకుపోయాయన్నారు. నగరంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు తమకు ఎంతో మద్దతు తెలుపుతున్నారన్నారు. ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు, దోమల నివారణకు అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లులు, పెన్షన్లు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వచ్చిన వెంటనే బీసీలకు 50 ఏళ్లకు పెన్షన్ ఇస్తుందన్నారు.

బిజెపితో రాజ్యాంగానికి ప్రమాదం..!

మొదటి పేజీ తరువాయి

విసిరారు.. సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ ఎన్నికల గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలన్నారు. అదే విధంగా జిల్లా ప్రజలకు సుపరిచితులు, మాజీ కలెక్టర్ కొప్పోలు రాజు పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, ఈయన ఎన్నికల గుర్తు హస్తంపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. మూలం రమేష్ మాట్లాడుతూ బిజెపి తిరిగి అధికారంలోకి వస్తే దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. అంతే కాకుండా ఎన్నికల ప్రచారంలో రాజ్యాంగాన్ని మార్చి వేస్తామని, మైనార్టీలకు ప్రస్తుతం అమలు చేస్తున్న 4 శాతం రిజర్వేషన్ రద్దు చేస్తామని ప్రకటించిందని ,మణిపూర్‌లో క్రిస్టియన్లపై, మైనార్టీలపై దాడులకు పాల్పడిందంటూ గుర్తు చేశారు. రాష్ట్రంలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రజలపై ఆర్థిక భారాలు మోపింది బిజెపి ప్రభుత్వమన్నారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీని ఓడించకపోతే దేశంలో రాజ్యాంగానికి ప్రమాదం వస్తుందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో పేద ప్రజల కలెక్టర్‌గా ఎస్‌సి, ఎస్‌టిలకు సేవచేసిన కొప్పోలు రాజును ఎంపిగా గెలిపించుకోవాలని తెలిపారు. నెల్లూరు సిటీలో నిజాయతీపరుడైన మూలం రమేష్‌ను ఆదరించాలని పిలుపునిచ్చారు.

మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంటు, సిటీలో నిజాయతీ నిబద్దత కలిగిన ఇద్దరు అభ్యర్థులు పోటీ చేస్తున్నారన్నారు. వారిని గెలిపించుకోవడం ద్వారా ప్రజా స్వామ్యం ఓటు ద్వారా గౌరవం పెరుగుతుందన్నారు. పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొప్పోలు రాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే దేశంలో సమానత్వం అనేది కనుమరుగవు తుందన్నారు. 2004లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి వామపక్షపార్టీలు అండగా నిలిచి ప్రభుత్వ పాలనకు సహకరించడంతో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం సాధ్యమైందన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ నేడు అవినీతిమయమైన రాజకీయాల్లో నీతివంతమైన రాజకీయాలకు చిరునామాగా ఉన్నది సిపిఎం మాత్రమే అనేది ఇటీవల బహిర్గతమైన ఎలక్ట్రోరల్ బాండ్ల వ్యవహారంలో బయటపడిందన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండు బిజెపితో కుమ్మక్కై, మతం పేరుతో, కులం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను విరజిమ్ముతున్న సమయంలో ప్రజలందరూ సమైక్యంగా ఉండటంతోపాటు ప్రజలందరూ ఎదుర్కొంటున్న కీలకమైన సమస్యలు పరిష్కారానికి సిపిఎం పోరాడి విజయాలు సాధిస్తుందన్నారు.సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీల నాయకులు రాజ్యాంగ నిర్మాత డాక్టరు బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయంలో నామినేషన్ రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్‌కు మూలం రమేష్ తన నామినేషన్‌పత్రాలను అందజేశారు.కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు విటపు బాలసుబ్రహ్మణ్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్, సిపిఎం రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు, మన్నూరు భాస్కరయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు, జొన్నలగడ్డ వెంకమరాజు, గోగుల శ్రీనివాసులు, కె.అజయ్‌కుమార్, తుళ్లూరు గోపాల్, మూలి వెంగయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన 'డబ్బుగొట్టు'

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలోని ఒకటవ వార్డు తెలుగుదేశం పార్టీ క్రియాశీలక నేత డబ్బుకొట్టు మల్లికార్జున ఆ పార్టీని వీడి వైసిపి కందుకూరు నియోజకవర్గం అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో వైసిపిలో చేరారు. గతంలో ఆయన పట్టణ తెలుగుదేశం పార్టీలో పని చేశారు. ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యర్థి అందరిని ఆప్యాయంగా కలుపుకోని పోగలిగిన బుర్రా మధుసూదన్ యాదవ్ కందుకూర్ అభ్యర్థి కావటం శుభ పరిణామన్నారు.

ఆయనతోపాటు తెలుగుదేశంలో క్రియాశీలకంగా పనిచేసే పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైసిపిలో చేరాయి. డబ్బుకొట్టు మల్లికార్జున ఆధ్వర్యంలో చేరిన వారిలో మాజీ టిడిపి టౌన్ జనరల్ సెక్రెటరీ డబ్బుకొట్టుహరి బాబు, డబ్బుకొట్టు రామారావు, ముకేశ్, రమేష్, ఎలికా గంగయ్య, ఎలికా ప్రసాద్, ఎలికా వెంకట్రావు, మాధవరావు, మాలకొండయ్య అప్పనబోయిన లక్ష్మి కాంతమ్మ ఉన్నారు.

వైసిపిలో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న బుర్రా

టిబి వ్యాక్సినేషన్‌పై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

క్షయ నివారణకు ఇప్పటి వరకు పుట్టిన పిల్లలకు మాత్రమే వ్యాక్సినేషన్ అందుబాటులో ఉండేదని, ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోని 18 ఏళ్లు దాటినా క్షయ వ్యాధితో బాధ పడుతున్న బాధితులందరికి టిబి వ్యాక్సినేషన్ తొలిసారిగా వేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య పేర్కొన్నారు. మంగళ వారం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమంపై జిల్లాలోని సిహెచ్‌సి, పిహెచ్‌సి, డాక్టర్లకు శిక్షణ నిర్వహించారు. డాక్టర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. జిల్లాలో చాపకింద నీరులా వ్యాప్తి చెందుతున్న టిబి మహమ్మారినీ నిర్మూలిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తొలి దశలో భాగంగా 12 జిల్లాలను ఎంపిక చేసిం దన్నారు. అందులో నెల్లూరు ఉందన్నారు. టిబి నిర్మూలన జిల్లాగా రూపొం దించేందుకు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలన్నారు. అనంతరం అడిషినల్ డిఎం అండ్‌హెచ్‌ఒ డాక్టర్ ఖాదరు వల్లి మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ నియ మనిబంధనల మేరకు 18 ఏళు దాటిన వారు, పొగాకు ఉత్పత్తులను వాడే వారు, మధు మేహ వ్యాధిగ్రస్తులు, టి.బి నివారణకు చికిత్సలు తీసుకున్న వారు; 60 ఏళ్ల పైబడిన వారికి, ఈ వ్యాక్సినేషన్ చేస్తామన్నారు.

మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ పెంచలయ్య

నేడు 'బుర్రా' నామినేషన్

ప్రజాశక్తి-కందుకూరు

నేడు ఉదయం 10 గంటలకు వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు బుర్రా మధుసూదన యాదవ్ తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కామకులకు, ప్రియమైన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ ప్రళకు సామాజిక దక్పథం కలిగిన మహాత్మ జ్యోతిబా పూలే, భారతరత్న అంబేద్కర్, బాపూజీ జగజీవన్ రామ్, విజ్ఞాన దాత అబ్దుల్ కలాం ఆశయ సాధకులకు, ప్రజాస్వామిక వాదులకు, అభిమానులకు అందరికీ ఆహ్వానం పలుకుతునట్లు ఆయన వెల్లడించారు. ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి సహకారం సంపూర్ణంగా తనకు ఉన్నట్లు తెలిపారు.

ఆశ్రమంలో జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు

ఆకలితో ఉన్న వారి ఆకలిని తీరుద్దాం.. వాళ్ల కళ్లల్లో ఆనందాన్ని చూద్దాం.. అనే నినాదంతో నిరంతరం పేదల అవసరాలను తీర్చే దిశగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రముఖ న్యాయవాది కొత్తూరి హరి కోటేశ్వరరావు, టీచర్ పద్మ దంపతుల కుమారుడు యువ న్యాయవాది కొత్తూరి శివకుమార్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని స్వర్ణ స్వయంకషి మానసిక వికలాంగుల ఆశ్రమంలో పిల్లలకు అల్పాహారం ,మధిర ఆదరణ అనాధ వద్ధాశ్రమంలోనివారికి మధ్యాహ్న భోజనం పెట్టారు. గుంటూరులోని కె.బి.ఆర్ అనాధ ఆశ్రమంలోని పిల్లలకు రాత్రి భోజనం ఏర్పాటు చేశారు. శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా హ్రదయ శ్రీ రవ్వా శ్రీనివాసులు , కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ చిన్ని వెంకట నాగసాయి పూర్ణ తేజ పాల్గొన్నారు.

రూ.3.81లక్షల నగదు స్వాధీనం

మొదటి పేజీ తరువాయి

అదుపులోకి తీసుకొని నగదు రూ. 4360/- నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమ మద్యం రవాణాను అరికట్టే చర్యల్లో భాగంగా కావలి రూరల్ పరిధిలో-14, సైదాపురం-10, బిట్రగుంట -30, అల్లూరు - 13, కొండాపురం-38, కలిగిరి-11, జలదంకి-17, వికె పాడు-18, సంగం-10, కందుకూరు రూరల్-14, ఎఫ్‌జె వాష్-1050 లీటర్లు , ఎస్‌ఈబి-158 మద్యం బాటిల్స్ లను సీజ్ చేశామన్నారు. ఎన్ని కల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు రూ.50వేలకు మించినగదు, ఎక్కువ నగలు తీసుకెళ్లొద్దని, ఒకవేళ అవసరాల రీత్యా తీసుకెళ్తే సంబంధిత ఆధారాలు, ధవీకరణ పత్రాలను అధికారులకు చూపించాలన్నారు.

ప్రజాశక్తి
బుధవారం 24 ఏప్రిల్ 2024

సోమిరెడ్డి నామినేషన్‌కి తరలిరండి

ప్రజాశక్తి-వెంకటాచలం

వెంకటాచలంలో బుధవారం ఉదయం 10 గంటలకు సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నామినేషన్ వేయనున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలు,టిడిపి,బిజెపి,జనసేన నాయకులు సోమిరెడ్డి అభిమానులు, యువత వేలాదిగా తరలివచ్చి సోమిరెడ్డికి మద్దతు పలికి నామినేషన్ విజయవంతం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న వైసిపి నాయకురాలు

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఇంటింటా ప్రచారానికి వెళ్తున్న తమకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని, జగనన్న సంక్షేమ పథకాలు పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు పూర్తి స్థాయిలో అందుతున్నాయని, ప్రజలంతా సంక్షేమ ప్రభుత్వానికే ఓటువేసి జగన్మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుంటామని చెబుతున్నారని, వైఎస్సార్సీపీ యువ నాయకురాలు, పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి అన్నారు. ఈ మేరకు నెల్లూరు సిటీ, 51వ డివిజన్, కపాడిపాలెంలో మంగళవారం స్థానిక కార్పొరేటర్ కాయల సాహిత్య, పార్టీ డివిజన్ ఇన్చార్జ్ కాయల సురేష్, స్థానిక నేతలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నెల్లూరు అభివృద్ధి కోసం ప్రత్యేకంగా రూపొందించిన మేనిఫెస్టో ప్రతులు ప్రతి ఒక్కరికీ అందిస్తూ అందులోని అంశాలను వివరించారు. సంక్షేమం, అభివద్ధి కోసం వైఎస్సార్సీపీ కి ఓటువేసి ఎంపీగా తన తండ్రి విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యే గా ఖలీల్ అహ్మద్ ను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని ప్రజలంతా స్వచ్ఛందంగా తెలియజేస్తున్నారని అన్నారు. ప్రజలు నుంచి లభిస్తున్న స్పందన మిక్కిలి సంతోషాన్ని కలిగిస్తోందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ స్థానిక నేతలు అరవ విజయ్ బాబు, బాలా ప్రసాద్, సందీప్, సరిత, ప్రమీల, శాంతి, పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మొయిల్ల గౌరి, కర్తం జ్యోతి, వెంకటాచలం హిమబిందు తదితరులు పాల్గొన్నారు. ప్రచారానికి వచ్చిన నేహారెడ్డికి పార్టీ స్థానిక నేతలు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు.

టీడీపీలోకి వలసలు...

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ప్రజలకు అందుబాటులో ఉండి నిత్యం వారి శ్రేయస్సు కోసం ఆహర్నిశలు కృషి చేస్తున్నడంతో తనపై నమ్మకంతో టిడిపిలోకి రోజురోజుకు వలసలు పెరుగుతున్నాయని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 41వ డివిజన్, స్కంద లేవుట్, సాయి నగర్ కు పలువురు, 30 వ డివిజన్ నక్క గోపాల్ నగర్ కు చెందిన మరి కొంతమంది, 12 41వ డివిజన్ కు చెందిన పలువురు సౌత్ మోపూరుకు చెందిన మరికొంతమంది నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర అభివద్ధి కోసం నారా చంద్రబాబు నాయుడు కషి చేస్తారని ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించి పేదరికాన్ని దూరం చేస్తారన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరస్తారన్నారు.

ఆదాల..హుందాగా వ్యవహరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు వైసిపి రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి హుందాగా వ్యవహరించాలని దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని స్థానిక బుజబుజ నెల్లూరు 25వ డివిజన్ కార్పొరేటర్ బద్దెపూడి గిరి మాదిగ హెచ్చరించారు. నెల్లూరు నగరంలోని ఆయన నివాసంలో మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుజబుజ నెల్లూరులోని నాగమ్మ కాలనీలో వైసిపి కార్యకర్తల మధ్య నీళ్ల వద్ద వివాదం ఏర్పడిందని, వారు వారు దాడులు చేసుకుంటే దానిని టిడిపికి ఆపాదించడం సరికాదన్నారు. దానికి సంబంధించి దాడి చేసిన వారు దాడికి గురైన వారు ఇద్దరు వైసిపి కార్యకర్తలేనన్నారు. ఈ వివాదం టీడీపీకి ఎటువంటి సంబంధం లేకపోయినా

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఓడిపోతారన్న భయంతో ఈ వివాదాన్ని టిడిపి పై రుద్దాలని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. టిడిపి కార్యకర్తలు క్రమశిక్షణ కలిగిన వారని ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య మాట్లాడుతూ పెద్దమనిషిగా ఉన్న ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఓటమి భయం కనిపిస్తుందన్నారు. హత్య రాజకీయాలు బుజబుజ నెల్లూరు సంస్కృతి కాదన్నారు. టిడిపి ఎస్సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ మాట్లాడుతూ దాడి చేసిన వారు వైసిపి కార్యకర్తలని గాయపడ్డ వారు కూడా వైసిపి కార్యకర్తలేనన్నారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ మాట్లాడుతూ నీళ్ల దగ్గర వైసిపి కార్యకర్తల మధ్య వచ్చిన వివాదాన్ని టిడిపికి రుద్దాలని చూడడం సరికాదన్నారు. వైసిపి నేతలు ఎన్ని డ్రామాలు వేసిన నెల్లూరు రూరల్‌లో భారీ మెజార్టీతో కోటంరెడ్డి గెలవడం ఖాయమన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు పిగిలం నరేష్, నగల్ల రాము, కరిముల్లా, షబ్బీర్, మాబాషా, గుంటగాని అశోక్, బాలకష్ణ యాదవ్, దొడ్డాక రమేష్ యాదవ్, రాజా, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్నే రావాలని ఆదాల కుమార్తె ఆదాల హిమబిందు తెలిపారు. 12వ డివిజన్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల తనయ హిమబిందు ఎన్నికల ప్రచారం చేశారు. జెడ్పి ఛైర్‌పర్సన్ అరుణమ్మ, నగర మేయర్ స్రవంతి తదితరులతో గడపగడప ఎన్నికల ప్రచారం రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల, ఎంపీ అభ్యర్థి విజయ సారెడ్డికు మద్దతుగా ఆదాల హిమహిమ ఎన్నికల ప్రచారం ఆదాల హిమబిందుకు ఘన స్వాగతం పలికారు. 12వ డివిజన్

ప్రచారంలో వైసిపి నాయకులు

ప్రజలు కరోనా వంటి మహమ్మారి కష్టకాలంలో ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఆదాల హిమబిందు చెప్పారు. అన్ని సంక్షేమ పథకాలు ఆగిపోకుండా కొనసాగాలంటే మళ్ళీ జగనన్న ప్రభుత్వమే రావాలని అందుకు ప్రజలు సంపూర్ణ సాహసం అందిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కుమార్తె ఆదాల హిమబిందు ప్రజలకు సూచించారు. రానున్న ఎన్నికల్లో రూరల్ ప్రజానీకం దీవెనలు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మెండుగా ఉన్నాయని చెప్పారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఫైనలియర్ విద్యార్థిని, విద్యార్థులు మార్చిలో మలేషియాలోని కెలెంటన్ యూని వర్సిటీలో ఇంటర్న్‌షిప్ చేయడానికి వెళ్లి విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి కళాశాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆ విద్యార్థులు వారి తోటి విద్యార్థులతో, అధ్యాప కులతో మలేషియా యూని

వర్సిటీలో జరిగిన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలేషియా యూనివర్శిటీలో డేటాసైన్స్ ఐ.ఒ.టి.పై ఇంటర్న్‌షిప్ చేయడం వల్ల తమకు ఎంతగానో ప్రయోజనంగానూ, అంతర్జాతీయ విద్యపై అవగాహన అంతర్జాతీయ విద్యలో గల స్థితిగతులు నేర్చుకున్నామని తెలిపారు. సాంకేతిక విద్య చదువుతున్న వారికి ఈ అనుభవం ఎంతగానో దోహదపడుతుందని, ఈ ప్రోగ్రాం తమ కళాశాల యాజమాన్యం కల్పించినందుకు వారికి ముందుగా ధన్యవాదములు తెలుపుకుంటూ తమకు ఎంతో ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమం నిరంతరం జూనియర్ విద్యార్థులకు కూడా కొనసాగించాలని కోరుతున్నామని తెలిపారు. మలేషియా యూనివర్శిటీ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తమకు అంతర్జాతీయ విద్యపై అందించిన నాలెడ్జ్, అనుభవాలు నేర్పినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, తోటి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజాశక్తి-అనంతసాగరం+ఏప్రిల్ 30న పదవి విరమణ పొందుతున్న మండలం సంజీవ్ నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పాపిశెట్టి నరసిం హు లను ఎంఇఒ-1 ఎం బాలకృష్ణారెడ్డి మంగళవారం పాఠశాలలను సందర్శించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ పాపిశెట్టి నరసింహులు విధి నిర్వహణలో నిబంధనతో, నిక్కచ్చిగా పనిచేశారని ఆయన అన్నారు. ప్రతి పాఠశాలలో ఆయన పని చేసినప్పుడు అభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రధానోపాధ్యాయులు పాపిశెట్టి నరసింహులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చేపట్టడం నుంచి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు పేర్కొన్నారు. విద్యార్థులకు తన దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థులతో కలిసి ప్రధానోపాధ్యాయులు నరసింహులు భోజనం చేశారు. పాఠశాల చివరిదినం కావడంతో ప్రతి విద్యార్థిని ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, బాలకృష్ణ, పావని, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షల్లో ఏడుగురు డిబార్

ప్రజాశక్తి-వెంకటాచలం

విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలో అనుబంధ డిగ్రీ కళాశాలల్లో మంగళవారం జరిగిన డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో ఏడుగురు విద్యార్థులు డిబార్ అయినట్లు వర్సిటీ పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ ఆర్ మధుమతి ఒక ప్రకటన తెలిపారు. ఉదయం జరిగిన డిగ్రీ ఐదవ ఆరవ సెమిస్టర్ పరీక్షల్లో 8409 మంది విద్యార్థులకు గాను 7721 మంది హాజరు కాగా మిగిలిన 688 మంది గైర్హాజయ్యారు. మధ్యాహ్నం జరిగిన నాలుగో సెమిస్టర్ పరీక్షల్లో 8834 మంది విద్యార్థులకు గాను 8337 మంది హాజరు కాగా మిగిలిన 497 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.కావలిలోని జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో ఇద్దరు, నెల్లూరులోని వివేకానంద డిగ్రీ కళాశాలలో ఒకరు మొత్తం ఏడుగురు విద్యార్థులు డిబార్ అయినట్లు పేర్కొన్నారు.

పలువురు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రూరల్ మండలం కొండలపూడి గ్రామానికి చెందిన వేదగిరి లక్ష్మీనరసింహస్వామి ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యులు అల్లూరు దినేష్ కుమార్ రెడ్డి, షేక్ మస్తాన్ తదితరులు నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కలిసి తమ మద్దతును ప్రకటించారు. సోమవారం నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలయంలో ఇరువురు నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని కలిసి తాము రానున్న ఎన్నికల్లో వైసిపికి మద్దతుగా తెలియజేస్తున్నామని చెప్పారు. కొండ్లపూడి గ్రామానికి చెందిన ముఖ్యనాయకులు స్వచ్ఛందంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి తన విజయానికి కృషి చేస్తామని ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇరువురు నాయకులను మనస్ఫూర్తిగా అభినందిస్తూ పార్టీ కండువా కప్పి సాదరంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. భవిష్యత్తులో వారికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు.కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ, సునీల్ రెడ్డి తదితరులున్నారు.

ప్రచారంలో నారాయణ కుమార్తె సింధూర

రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువు...

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

మన రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయని ఓ టిఫిన్ బండి పోయిందని నిరుపేద మహిళ పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టినా నమోదు చేయకపోవడమే ఇందుకు నిదర్శనమని మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె సింధూర నారాయణ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మహిళా శక్తి టీఎం, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నెల్లూరు నగరం 44 డివిజన్ ఓల్డ్ జడ్పీ ఆఫీస్,46వ డివిజన్ మండపాల వీధి.. తదితర ప్రాంతాల్లో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రతీ ఇంటికెళ్లి... 2014 నుంచి 2019 వరకు నారాయణ చేసిన అభివద్ధిని ప్రజలకి తెలియజేశారు. మహిళలు, యువత, వద్ధులు పలు సమస్యలను ఆమె దృష్టికి తెచ్చారు. ఎవరూ అధైర్యపడవద్దని...వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని మీ సమస్యలు, మీ కష్టాలు..మీ బాధలు అన్నీ తీరిపోతాయని ఆమె వారికి కొండంత ధైర్యాన్ని నింపారు . ప్రజలందరూ ఆలోచించి మే 13న జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును...సైకిల్ గుర్తుపై ఓటేసి...నాన్నని ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం సింధూర నారాయణ మీడియాతో మాట్లాడుతూ ఏ డివిజన్‌కెళ్లినా ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని...అలాగే పలువురు పలు సమస్యలను నా దష్టికి తీసుకువస్తున్నారన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
బుధవారం 24 ఏప్రిల్ 2024

విజయసాయిరెడ్డి నామినేషన్ దాఖలు

నామినేషన్ అనంతరం ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు పార్లమెంట్ స్థానానికి వైసిపి అభ్యర్థిగా వి.విజయ సాయిరెడ్డి మంగళ వారం కలెక్టర్ కార్యాలయంలో నామి నేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరి నారాయణ్ కు నామినేషన్ పత్రాలు అంద జేశారు. అనంతరం కలెక్టర్ ఆఫీసు వద్ద మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు నేల తల్లి రుణం తీర్చుకునే అవకాశం కల్పించినందుకు మా పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, భారతమ్మకు హృదయపూర్వక కతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈరోజు తన జీవితంలో సువర్ణాక్షరాల తో లిఖించదగ్గ రోజని, సొంత జిల్లాలో పార్లమెంట్ స్థానానికి వైఎస్సార్సీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జీవితంలో అన్నింటి కంటే గొప్ప రోజుగా భావిస్తున్నానని అన్నారు. 1952లో తొలి సార్వత్రిక ఎన్నికలతో ప్రారంభమైన నెల్లూరు పార్లమెంట్ గడిచిన 72 సంవత్సరాల్లో 10 మంది మహనీయులు లోక్ సభకు పంపించిందని, అటువంటి స్థానానికి పోటీ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన న్నారు. రాజకీయ దిగ్గజం బెజవాడ రామచంద్రారెడ్డి తో మొదలైన నెల్లూరు లోక్ సభ ఎంపీల జాబితాలో నా పేరు చేరనుండడంతో ఇక్కడి ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. 2009 నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున నెల్లూరు పార్లమెంట్ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించిన మేకపాటి రాజ మోహన్ రెడ్డి, 2019 నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి బాటలో నడుస్తానన్నారు. ఆధునిక ప్రజాతంత్ర భారతంలో అనేక మంది పెద్దలు, ప్రముఖ దురంధరులు ఎన్నికైన పెద్దల సభకు తాను 8 ఏళ్లుగా రాష్ట్ర దేశ ప్రజలకు అనేక విధాలుగా సేవచేసిన అవకాశం దక్కించుకున్నానని అన్నారు. 2016 నుంచి రాజ్యసభకు కొన్నేళ్లుగా పార్లమెంటరీ పార్టీ నేతగా సేవ చేసి, ఇప్పుడు జూన్ నుంచి నెల్లూరు ఎంపీగా కొత్త హెూదాతో పార్లమెంట్ లో ప్రవేశిస్తానని ప్రగాఢంగా విశ్వసిస్తున్నానన్నారు. ఆడిటర్‌గా మొదలైన నా ప్రస్థానం పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషించే అవకాశం ఆ భగవంతుని వల్ల నాకు కలిగిందన్నారు. ఈ మేరకు నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరి ఆశీస్సులు కావాలని, మీకు సేవ చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు బీద మస్తాన్ రావు, ఆదాల ప్రభాకర్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, న్యాయవాది మలిరెడ్డి శ్రీనివాసులరెడ్డిలు పాల్గొన్నారు. అంతకు ముందు రామ్మూర్తి నగర్ లోని తన క్యాంపు కార్యాలయం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిసిపోయింది. నెల్లూరు పార్లమెంట్ స్థానానికి నామినేషన్ వేస్తున్న తమ అభిమాన నేతకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. సర్వమత గురువులు ప్రత్యేక ప్రార్థనలతో విజయసాయి రెడ్డిని ఆశీర్వదించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యలయానికి బయల్దేరి నామినేషన్ దాఖలు చేశారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో ఎఎస్‌పేట మండలానికి చెందిన షేక్.రంతుల్లా (జీబు రంతుల్లా), సందానీ బాషాల నేతృత్వంలో 300 మందికిపైగా వైసిపిలో చేరారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద వారికి కండువాలు కప్పి ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. సమస్యలు పరిష్కరించడంలో ప్రత్యేక చొరవ చూపి ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో తనవంతు కృషి చేస్తానన్నారు.

'ఇండియా ఫోరమ్'తో అభివృద్ధి సాధ్యం

మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి : దేశంలో త్వరలోనే ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని రాహుల్ గాంధీ ప్రధానిగా చూడబోతున్నామని ఇండియా ఫోరమ్‌లోని కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి సోము అనిల్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఉదయగిరి జిల్లాగా చేసే ఘనత ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇప్పటికే బిజెపి ప్రభుత్వంతో దేశ ప్రజలు విసిగిపోయారని తెలిపారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి నోచుకోక విపరీతమైన నిత్యావసర వస్తువులు గ్యాస్, పెట్రోలు, కరెంటు, బస్‌ఛార్జీలు అధిక ధరలతో అల్లాడుతున్నారన్నారు. చరిత్ర కలిగిన ఉదయగిరిలో సరైన విద్య, వైద్యం, రోడ్డు సౌకర్యం సాగు, తాగునీరు లేక వలసలు అధికం అయ్యాయన్నారు. వీటన్నిటినీ అరికట్టేందుకు బడుగు బలహీన వర్గాలను ఆదుకునేందుకు అది ఒక్క ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలియజేశారు. అందుకు నియోజకవర్గ ప్రజలు ఆలోచించి ఎంఎల్ఎ అభ్యర్థి తనను, ఎంపి అభ్యర్థి కొప్పుల రాజుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని త్వరలోనే ఉదయగిరి కోటపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరబోతుందన్నారు.

రాజీ కుదిరింది..

- ముగిసిన దాయాదుల పోరు
- దివి శివరాంతో 'ఇంటూరి' సయోధ్య
- టిడిపిలో వివాదం.. టీ కప్పులో తుఫాన్‌లా ముగిసింది

ఇంటూరి నాగేశ్వరరావు

దివి శివరాం

ఇంటూరి రాజేష్

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజక వర్గ టిడిపిలో దాయాదుల పోరు ముగి సింది. ఇంటూరి రాజేష్, నాగేశ్వరరావు రాజీ పడ్డారు. తెలుగు దేశం పార్టీ కందుకూరు నియోజక వర్గ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ను ఓడించడానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి తీరుతానని ఇంటూరు రాజేష్ కొంతకాలంగా ప్రకటిస్తూ వస్తున్న విషయం తెలిసిందే . రాజేష్ మొన్నటి వరకు ఎన్నికల ప్రచారం కూడా నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం రాజేష్‌కి మద్దతుగా నిలుస్తూ వచ్చారు. శాసనసభ ఎన్నికల్లో నాగేశ్వరరావుకు మద్దతు ఇచ్చేది లేదని డాక్టర్ దివి శివరాం పలుమార్లు బాహాటంగానే ప్రకటించారు. ఈ గొడవ అంతా టీ కప్పులో తుఫాన్‌లా ముగిసిపోయింది. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చొరవతో దివి శివరాంతో పాటు ఇంటూరి రాజేష్, ఇంటూరి నాగేశ్వరరావు సయోధ్యకు అంగీకారం తెలిపారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ఇంటూరి రాజేష్‌ను కలిశారు.చర్చలు జరిపారు. రాజేష్‌తో కలిసి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి దివి శివరాం ఇంటికి వెళ్లారు. పార్టీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు మద్దతు తెలపడానికి దివి శివరాం ,రాజేష్‌లను వేమిరెడ్డి ఒప్పించాడు. వేమిరెడ్డి ఆ తర్వాత పాత్రికేయులతో కూడా మాట్లాడారు. శాసనసభ ఎన్నికలను ఉమ్మడిగా ఎదుర్కోవాల్సిన అవసరాన్ని వేమిరెడ్డి నొక్కి చెప్పారు. వేమిరెడ్డి ఈ రాత్రికి నాగేశ్వరరావుతో కలిసి దివి శివరాం ఇంటికి వెళ్తారని తెలిసింది. దివి కుటుంబాన్ని ఇంటూరి నాగేశ్వరరావు అవమానించారు అంటూ డాక్టర్ దివి శివరాం ఇన్నాళ్లుగా నిప్పులు చెరిగిన విషయం తెలిసిందే. వేమిరెడ్డితో కలిసి నాగేశ్వరరావు దివి శివరాం ఇంటికి వెళ్లిన తర్వాత నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో చెలరేగిన తుఫాను పూర్తిగా ముగిసిపోయే అవకాశముంది.

అట్టహాసంగా ఇంటూరి నామినేషన్

భారీ ర్యాలీతో వెలుతున్న టిడిపి అభ్యర్థి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు నామినేషన్ అట్టహాసం జరిగింది. మంగళవారం జరిగిన ఈ నామినేషన్ ఘట్టానికి మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజల ఆశీస్సులతో సబ్ కలెక్టర్ కార్యాలయంలో 2.19 గంటలకు ఆయన ఇంటూరి నాగేశ్వరరావు నామినేషన్ సమర్పించారు. నాగేశ్వర రావు సతీమణి ఇంటూరి సౌజన్య మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

ఉదయం కందుకూరు మండలం మహాదేవపురంలో అంకమ్మ తల్లికి ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు మొదట పూజలు నిర్వహించారు. తర్వాత పెద్దబజారు లోని వినాయకుడు, రామాలయం, కన్యకా పరమేశ్వరి ఆలయం తర్వాత కనిగిరిరోడ్డులోని అయ్యప్ప, ఆంజనేయస్వామి ఆలయాల్లో నాగేశ్వ రరావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని పెద్ద మసీదులో దువ్వా, టౌన్ చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు.

ఉదయం 9 గంటలకే పార్టీ కార్యాలయంవద్ద ప్రజల తాకిడి మొదలైంది. జనసందోహం మధ్య 10.30 గంటలకు నామినేషన్ ర్యాలీ మొదలై పామూరు బస్టాండ్, ఎన్‌టిఆర్ విగ్రహం సెంటర్, అంకమ్మ గుడి వరకు చేరుకునేసరికి మూడు గంటలకు పైగా సమయం పట్టింది. అక్కడ నాగేశ్వరరావు, ఇతర నాయకులు అంకమ్మతల్లికి ప్రత్యేక పూజలు జరిపారు. అక్కడి నుంచి పోస్టాఫీస్ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జరిగిన ర్యాలీకి జనం పోటెత్తారు. జనసేన, ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు నినాదాలతో హెూరెత్తించారు. మధ్యలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలకు నాగేశ్వరరావు గారు పూలమాలవేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమ కుమారి, పట్టణపార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు, జనిగర్ల నాగరాజు నార్నే రోశయ్య, మాదాల లక్ష్మీనరసింహం, నియోజకవర్గ జనసేన అధ్యక్షుడు పులి మల్లికార్జునరావు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఘట్టమనేని హరిబాబు, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కంద్రా మాల్యాద్రి, ఉన్నం వీరాస్వామి, చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, నాదెళ్ల వెంకట రమణయ్య, కూనం నరేంద్ర, గోచిపాతల మోషే, గుళ్ళా శ్రీను, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, బండారు సోమరాజు, షేక్ నాయబ్ రసూల్, నాదెళ్ల వెంకట సుబ్బారావు, మోదడుగు వెంకటేశ్వర్లు, కొత్తూరి వెంకట సుధాకర్ , చీదెళ్ల వేణు, మద్దసాని కష్ణ, షేక్ మున్నా, పొడపాటి మహేష్, ముచ్చు లక్ష్మీరాజ్యం, జొన్నలగడ్డ రమణమ్మ, ముచ్చు శ్రీను, సవిడిబోయిన వెంకటకష్ణ, ముచ్చు వేణు, షేక్ సలాం, పులి నాగరాజు, జనసేన నాయకులు దేగల దొరస్వామి నాయుడు, గోకరాజు మదన్, బిజెపి నాయకులు ఉన్నం భాస్కరరావు, జొన్నాదుల రాఘవులు వరప్రసాద్, గ్రామ పార్టీల అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

పలుచోట్ల వైసిపి ఎన్నికల ప్రచారం

ఇందుకూరుపేటలో విజయసాయిరెడ్డి ప్రచారం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ప్రశాంతిరెడ్డి కోవూరు ఎంఎల్ఎగా వస్తే ప్రజలకు అశాంతే మిగులుతుందని వైసిపి ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయి రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గంగపట్నం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డితో పాటు విజయసాయి రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. గంగపట్నం ప్రజలు మేళతాళాలతో విజయ్ సాయి రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో పదవులు అనుభవించి తమ పార్టీకి వెన్నుపోటు పొడిచి మళ్లీ వెన్నుపోటుదారులతో జతకట్టిన ఘనత వేమిరెడ్డి కుటుంబానికి చెందుతుందన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డిని ఆరుసార్లు ఎంఎల్ఎగా చేసిన కోవూరు నియోజకవర్గ ప్రజలు ఏడోసారి ఎంఎల్ఎగా పట్టంకట్టి మంత్రిగా చూడాలన్నారు. అనంతరం ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంతోమంది జీవితాలు నాశనం చేశారని వారి కుటుంబ సభ్యుల ఉసురు ఆయనకు తగులుతుందన్నారు. దేశ చరిత్రలోనే ఒక ఎంఎల్ఎ గడపగడపకు తిరిగిన దాఖలాలు లేవన్నారు. ఎంఎల్ఎగా తనను, ఎంపిగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జొన్నవాడ ఆలయ చైర్మన్ మావులూరు శ్రీనివాసులు రెడ్డి, ఎపి పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, కేతిరెడ్డి సతీష్ రెడ్డి, లేబూరు మహేష్ రెడ్డి, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : చౌటపల్లి శంకవరం వెంకటాద్రిపాలెం గ్రామాలలో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా వింజమూరు మండలం చౌటపల్లి శంకవరం వెంకటాద్రి పాలెం గ్రామాలలో చేపట్టిన ప్రచార కార్యక్రమంలో మండుటెండను సైతం లెక్క చేయకుండా స్వచ్ఛందంగా తరలివచ్చారు. జగనన్న సంక్షేమం అభివృద్ధి కొనసాగాలంటే ఎంఎల్ఎ అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి తనను, ఎంపి అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని మంగళవారం వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటా ప్రచారాన్ని ఇబ్రహీంపేట నుండి కరపత్రాలను పంచుతూ ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్వీనర్ రఘు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను వలంటీర్ల ద్వారా ప్రతిఒక్క ఇంటికి అందించిన ఘనత వైసిపికే చెందుతుందని, మూడోసారి శాసనసభ్యుడిగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమణయ్య, ఎ కె సుందర్ రాజ్, దేవరకొండ భాస్కర్, గందూరి శ్రీనివాసులు, పెండ్లి వెంకటేశ్వర్లు, నిర్మల్, శేఖర్ యాదవ్, దేవరకొండ వరుణ్, రమేష్, సురేష్, బాలాజీ, రంగనాయకి, షమీవుల్లా, ఖలీల్, కన్నా, సాల్మన్ రాజ్, దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చిలకపాడు, శెట్టిసముద్రం గ్రామాల్లో స్థానిక సర్పంచ్ సిద్ధంరెడ్డి రమాదేవి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మే 13న జరుగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఆత్మకూరు అసెంబ్లీ అభ్యర్థిగా మేకపాటి విక్రమ్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిలకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బుధవారం ఆత్మకూరులో ఎంఎల్ఎ అభ్యర్థి విక్రమ్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

పలుచోట్ల టిడిపి ఎన్నికల ప్రచారం

సంగంలో ప్రచారం నిర్వహిస్తున్న ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-సంగం

మండలంలోని వంగళ్లు, జంగాలకండ్రిక, మర్రిపాడు గ్రామాలలో మాజీ మంత్రి టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ప్రజాగళం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆనం రామనారాయణ రెడ్డికి టిడిపి నాయకులు, కార్యకర్తలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో ఆనం రామనారాయణ రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. పలువురు నాయకులు భారీ గజమాలలతో సత్కరించారు. ఎన్నికల ప్రచారంలో వంగల్లు గ్రామ సర్పంచ్ రామయ్య వైసిపి నుండి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు విడుదల చేసిన ఆరు సూత్రాల ప్రణాళిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ ఐదు సంవత్సరాలు పాలించిన వైసిపి పార్టీ చేసినవన్నీ దగాలు, మోసాలని విమర్శించారు. తాను ఎంఎల్ఎగా ఉన్న సమయంలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. తనను ఎంఎల్ఎగా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపిగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. టిడిపి నాయకులు ఆనం రంగమయూర్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, వంగళ్లు దేవస్థానం చైర్మన్ రఘురామయ్య, మాజీ జెడ్‌పిటిసి చంద్రశేఖరయ్య, మోహన్, భరత్ రెడ్డి, హరి రెడ్డి, జనార్దన్ రెడ్డి, భీమేశ్వర్ రెడ్డి, పార్థసారధి రెడ్డి, హజరత్, షాబ్జాన్, బాణా శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలోకి వంగల్లు సర్పంచ్

వంగల్లు గ్రామ వైసిపి సర్పంచ్ రామయ్య మంగళవారం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసమే టిడిపిలోకి చేరానని తెలియజేశారు. వైసిపి పాలనలో గ్రామాలలో అభివృద్ధి శూన్యమన్నారు. ఏ అభివృద్ధి పని చేయాలన్నా నిధులు లేవని తెయజేశారు. అందువల్లే తాను టిడిపిలో చేరానని తెలియజేశారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : అభివృద్ధి టిడిపితోనే సాధ్యమవుతుందని మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, మాజీ కన్వీనర్ చంద్ర వెంకయ్య అన్నారు. మంగళవారం చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గ ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విజయం కోసం వేంపాడు పంచాయతీలోని వెంగమాంబ పురం, వేంపాడు ఎస్‌సి ఎస్‌టి కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి ఓటర్స్‌కు తెలియబరిచారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి పోక మహేశ్వరరావు, తెలుగు యువత ముజ్జే లక్ష్మీనారాయణ, కాకర్ల మహేశ్వరరావు, దేవినేని ప్రసాద్, బిసిసెల్ అధ్యక్షులు మానం కొండలరావు, నూతలపాటి బాలయ్య, వెంకట నారాయణ, ఎస్‌సి సెల్ తాతపూడి లభాను, పరుచూరి చలం, నాదెండ్ల రాజేంద్ర, పుల్లయ్య ఆరోను, ఆరికొండ వెంకటరత్నం, మాలకొండ రాయుడు, రత్తయ్య, గుంటుపల్లి శ్రీనివాసుల నాయుడు, గ్రామస్తులు, తదితరుల పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సోమశిల గ్రామంలోని హిల్ కాలనీలో సోమశిల మాజీ ఎంపిటిసి, టిడిపి నాయకులు యోగు సతీమణి యోగురాధ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఆరు పథకాలు గురించి అవగాహన కల్పించి కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13వ తేదీ జరగబోయే ఎన్నికల్లో ఓటు వేసి ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు తెలుగుదేశం పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఐదేళ్ల వైసిపి పాలనతో ప్రజలు విసిగిపోయారని రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆనం కైవల్యారెడ్డి పేర్కొఅన్నరు. మంగళవారం పట్టణంలోని పంటవీధి పరిసర ప్రాంతాలలో బిజెపి టిడిపి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. టిడిపి బిజెపి బలపరిచిన కూటమి అభ్యర్థులు ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామ నారాయణరెడ్డిని, నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ప్రజలందరూ మంచి మనసుతో ఆదరించి ఓట్లు వేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజా రెడ్డి, కుడుముల సుధాకర్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పాతవూరులోని 5వ వార్డ్‌లో మంగళవారం ఇంటింటి ప్రచారంలో కావ్య క్రిష్ణారెడ్డి కుమార్తె సంహిత రెడ్డి జోరుగా ప్రచారం సాగుతోంది. ప్రతి ఇంటా ప్రజాదరణ పొందుతూ ఆప్యతగా పలకరిస్తూ జోరుగా కార్యకర్తలలో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ ప్రచారం సాగిస్తూ ఉంది. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ఉదయగిరి దుర్గంపై ఎగిరే జెండా ఎవరిది..!

- ఓటు ఎవరి వైపు
- మేకపాటి బ్రాండ్ కా..యువనేత అభినవ్ కృషికా..
- గెలుపు గుర్రాలైన మేకపాటి.. కంభం వైపా..
- ఇద్దరు నూతన అభ్యర్థులు గెలుపు ఎవరిని వరిసుందో..!

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి నియోజకవర్గం రాజకీయంలో మరింత ముందు ఉండే ప్రాంతం. అనేక వ్యూహాలు, ప్రతి వ్యూహాలు ఈ నియోజకవర్గం లోని నాయకులకే సొంతం. యుక్తులు, కుయుక్తులతో గెలుపే తమ అంతిమ లక్ష్యంగా చేసుకొని ఎవరికి వారు రాజకీయ పావులు కదుపుతున్నారు. ఈ వ్యూహాలు ఆనవాయితీగా ప్రతి ఎన్నికల్లో వస్తున్నప్పటికీ గతానికి భిన్నంగా ఇద్దరూ నూతన అభ్యర్థులు కావటంతో ఎవరు ఉదయగిరి దుర్గం పై తమ జయకేతనం ఎగరవేస్తారనేది నియోజకవర్గ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఓటరు మహాశయుడి తుది తీర్పు ఎవరిని వరిస్తుందో అనే చర్చలు జోరుగా సాగుతున్నాయి.

టిడిపి అభ్యర్థికాకర్ల సురేష్

వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

1985-1994 నుండి 2009 వరకు ఐదు సార్లు పోటీ చేసి రెండు సార్లు విజయంకంభం విజయరామిరెడ్డి విజయం సాధించారు. ఈయన 1985 లో కాంగ్రెస్ పార్టీ మేకపాటి రాజమోహన్ రెడ్డి ప్రత్యర్థి పై ఓటమి పాలయ్యారు. 1994లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా మాదాల జానకిరామ్ కాంగ్రెస్ అభ్యర్థి పై విజయం సాధించి 1999లో మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి పై కూడా టిడిపి తరపున ఘనవిజయం సాధించారు. 2004, 2009 కాంగ్రెస్ పార్టీ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పై టిడిపి అభ్యర్థిగా ఓటమి పాలయ్యారు. 2009 నుండి 2019 వరకు ఐదు సార్లు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పోటీ చేసి నాలుగు సార్లు ఎమ్మెల్యే చేసిన మేకపాటి ఉదయగిరి రాజకీయాలకు బ్రాండ్‌గా నిలిచారు. 2004, 2009 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రత్యర్థి టిడిపి కంభం విజయరామిరెడ్డి పై ఘన విజయం సాధించారు. 2012లో వైసిపి తరపున టిడిపి అభ్యర్థి బొల్లినేని వెంకట రామారావు పై ఘనవిజయం సాధించారు. 2014లో టిడిపి అభ్యర్థి బొల్లినేని వెంకట రామారావు పై వైసిపి అభ్యర్థిగా ఓటమిపాలయ్యారు. మరల 2019 లో టిడిపి అభ్యర్థి బొల్లినేని వెంకట రామారావు పై అత్యధిక మెజార్టీతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఘన విజయాలు సొంతం చేసుకున్నారు. వీరికి తోడు 1999 కావలి టిడిపి ఎమ్మెల్యే గా గెలుపొందిన వంటేరు వేణుగోపాల్ రెడ్డి, 2001-2006 వరకు జెడ్‌పి చైర్మన్ గా నెల్లూరు జిల్లా మాజీ జిల్లా జెడ్‌పి చైర్మన్ చెంచల బాబు యాదవ్ తోడు కావడంతో ఈ గెలుపు ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ వైపు ఉంటుంది అనేది ఒక అంచనా...గతంలో ఇద్దరు ప్రత్యర్థులు ఇరువురు ఎదురు పడ్డ ఎంతో గందరగోళం చోటు చేసుకునేది. భద్ధశత్రువులాగా ఉన్న వీరు ఇప్పుడు ఒక్కటై ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైపు నిలవడం ఉదయగిరి దుర్గం పై విజయ కేతనం ఎగురుతుందా...లేక



మాజీ ఎంఎల్ఎ
కంభం విజయరామిరెడ్డి

మాజీ ఎంఎల్ఎ
మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి

మాజీ ఎంఎల్ఎ
వంటేరు వేణుగోపాల్‌రెడ్డి

మేకపాటి బ్రాండ్ యువ నేత అభినవ్ వ్యూహాల వైపు గెలుపు ఉంటుందా..అనేది ఓటరు తీర్పు పై ఆధార పడి ఉంది. 1985-2019 వరకు మేకపాటి బ్రాండుగా మేకపాటి సోదరులు ఉదయగిరి నియోజకవర్గం లో అనేక సేవలు మెట్టప్రాంత అభివృద్ధి కోసం విద్య ఆరోగ్యం సృష్టి కర్తలుగా 40 సంవత్సరాల బ్రాండ్ గా చెరగని ముద్ర వేసుకున్న ఫ్యామిలీకి ఇప్పుడు తనదైన శైలిలో తండ్రి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గెలుపునకు వ్యూహాలు రచిస్తూ పావులు కదుపుతున్నా యువనేత అభినవ్ రెడ్డి వైపు గెలుపు వరిస్తుందా.. గత నలభై ఏళ్లుగా ఉదయగిరి నియోజకవర్గం లో మేకపాటి అనే వాళ్ల బ్రాండ్ గా నిలబడి పోయారు. వారి పరిధిలో వారు అన్నా తమ్ముళ్ల ఎంతో అభివృద్ధి చేశారు. ఇప్పుడు సేవ మూర్తుల ట్రెండ్ కొన సాగుతుందా లేకపోతే బ్రాండ్ గా మారిన మేకపాటి కుటుంబం కొన సాగు తుందా అనేది వేచి చూడాలి. గతంలో నియోజకవర్గంలో కొత్త అభ్యర్థులకు రెండవసారి ఛాన్స్ ఇచ్చేవారు. టిడిపి అభ్యర్థి బొల్లినేని వెంకట రామారావుకు రెండోసారి విజయంను నియోజకవర్గ ప్రజలు అందించారని ఈ ఏడాది జరిగే ఎన్నికల్లో ఇద్దరు కొత్త వ్యక్తులే ఈసారి గెలుపు ఎవరిని వరిస్తుందో ప్రజలు ఎవరిని ఆశీర్వదిస్తారో రోజురోజుకు నాయకుల్లో ఉత్కంఠం పెరుగుతుంది.

6వ రోజు 7నామినేషన్‌లు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఆరవ రోజు ఉదయగిరిలో మూడు పార్టీ సభ్యులు నలుగురు ఇండిపెండెంట్ అభ్యర్థులు మొత్తం ఏడుగురు నామినేషన్‌లు దాఖలు చేశారు. మంగళవారం స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమకుమార్‌కు వారు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఇండియా ఫోరమ్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి కలిగిరి నుండి సోము అనిల్‌కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ, బిజ్జం కృష్ణప్రియ ఇండిపెండెంట్ అభ్యర్థిగా కొండాపురం మండలం లింగన్నపాలెం, పైడి మనోహర్ రాడికల్ ఆఫ్ ఇండియా పార్టీ అభ్యర్థి అంబేద్కర్ రిస్ట్‌గా దుత్తలూరు మండలం నందిపాడు గ్రామ, కుంకు బాలాజీ యుగతులసి పార్టీగా ఉదయగిరి మండలం లింగంనేనిపల్లి నుండి, మూల వెంకటరమణారెడ్డి కలిగిరి మండలం వల్లేటి పాలెం, వింజమూరు శ్రీకాంత్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా కావలి ధారావారి, స్ట్రీట్ కేతిరెడ్డి కష్ణ కుమార్ రెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్‌లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఇండియా ఫోరమ్ అభ్యర్థి అనిల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీని ప్రజలు బాగానే ఆదరిస్తున్నారని తెలిపారు. అధికారంలోకి రాగానే ఉదయగిరిని జిల్లా చేసేంత వరకూ నిద్ర పోనని హామీనిచ్చారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి, మాజీ కలెక్టర్ రాజు జిల్లాపై ఎంతో అవగాహన కలిగిన వారిని ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై ఓటు వేసి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి రాజును ఉదయగిరి అసెంబ్లీ కూటమి అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

4 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గంలో అసెంబ్లీ అభ్యర్థులుగా నలుగురు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి, కావలి ఆర్.డి.ఒ. వి.కె. శీనానాయక్ తెలిపారు. కాగా ఇండిపెండెంట్ అభ్యర్థులుగా గాలి రవికుమార్, గర్రె సురేష్ బాబులు తమ నామ పత్రాలను దాఖలు చేశారు. గతంలో నామినేషన్లు వేసిన రాడికల్ పార్టీ అఫ్ ఇండియా (అంబేద్కరిస్ట్) అభ్యర్థి యెల్లు సాల్మన్ తన 3వ సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు. పిరమిడ్ పార్టీ అఫ్ ఇండియా అభ్యర్థి సబ్బెల విజయభాస్కర్ రెడ్డి తన 2వ సెట్ నామపత్రాలని రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.

సభా ప్రాంగణంలో పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి

వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు వేలాదిగా నియోజకవర్గ ప్రజలు తరలి వచ్చేందుకు ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తనయుడు యువనేత మేకపాటి అభినవ్ రెడ్డి సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. మంగళవారం స్థానిక తెలుగు బాప్టిస్ట్ చర్చ్ ఆవరణంలో నియోజకవర్గ ప్రజలకు ఏర్పాటు చేయనున్న సభను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి నామినేషన్ అపూర్వ ఘట్టానికి వేలాదిగా నాయకులు పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొననున్నారని వచ్చిన వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకుగాను అన్ని ఏర్పాట్లను పరిశీలిస్తున్నామన్నారు. కావున నియోజకవర్గంలోని పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని తన తండ్రి నామినేషన్‌ను విజయవంతం చేయాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ప్రజాశక్తి-వరికుంటపాడు

పట్టుబడిన ట్రాక్టర్లు

మండలంలోని గణేశ్వర పురం గ్రామ పిల్లపేరువాగులో గుత్తేదారులు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని సమాచారం మేరకు ఎస్ఐ తిరుపతయ్య సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడిలో రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం 20వ వార్డులోని వైసిపి గృహసారథి తోట హనుమంతు సోమవారం రాత్రి తెలుగుదేశం పార్టీలో చేరారు. దిలీప్‌కుమార్ రాయపాటి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హనుమంతుతో పాటు పెద్దఎత్తున యువత తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి - జనసేన ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వీరికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథం, మంచితనం, నిజాయితీ ఉన్న కావ్య క్రిష్ణారెడ్డిని ఎంఎల్ఎ చేసుకోవాల్సిన అవసరం ఉందని, కావలి అభివృద్ధి కావ్య క్రిష్ణారెడ్డితోనే సాధ్యమని తెలిపారు.

బహుమతులు అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు

శ్రీ గణేష్ సేవా మిత్ర మండలి ఆధ్వర్యంలో నిడుముసులి గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా ఫలితాలు, క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గాలి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని గురువులకు, తల్లిదండ్రులకు భవిష్యత్తులో మంచిపేరు తీసుకోరావాలని కోరారు. పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధిస్తే ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు సుమన్, ప్రసాద్, నరసింహ, సుబ్బారెడ్డి, అధ్యాపకులున్నారు.

ఘనంగా కళ్యాణోత్సవం

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని అన్నవరం అరుంధతీయవాడ కాలనీలో సీతారాముల ఆలయంలో మంగళవారం సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది. అంగరంగ వైభవంగా జరిగిన కళ్యాణానికి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి దంపతులు పాల్గొన్నారు. గ్రామ ఉభయ దాతలు భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానాన్ని కూడా పంచిపెట్టారు. ఉభయ దాతలు దువ్వూరి మాల్యాద్రి, కాశమ్మ స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.

సంక్షేమ పథకాలకు ప్రజల మద్దతు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలపై, ప్రజల్లో ఆయనకున్న ఆదరణపై ఆకర్షితులై పలువురు వైసిపిలో చేరుతున్నారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయంలో ఎంఎల్ఎ సమక్షంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రముఖ న్యాయవాది నంద ఓబులేసు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి మతతు తెలిపారు. దాంతో ఆయనను అభినందించిన ఎంఎల్ఎ మేకపాటి నందా ఓబులేసులో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జెడ్‌పి మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరే వారికి ఎల్లప్పుడూ సముచిత స్థానం ఉంటుందని, అదేక్రమంలో మద్దతు తెలిపిన వారందరికీ తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. న్యాయవాది ఓబులేసు సేవాభావం కలిగిన వ్యక్తిని ఎందరో పేదలకు దళితులకు న్యాయ సహాయం అందించడంలో ముందుండి కృషి చేస్తున్నారన్నారు. అలాంటి వ్యక్తి తమకు మద్దతు తెలపడంపై సంతోషం వ్యక్తంగా ఉందన్నారు. నందా ఓబులేసు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని

ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డికి మద్దతు తెలియజేస్తున్న నందా ఓబులేసు

విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయం వలంటీర్ వ్యవస్థ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకే అందేలా చేయడం గొప్ప విషయమన్నారు. గతంలో అప్పటి పాలకులు ఇళ్లల్లో సేవలు చేస్తే గానీ సంక్షేమ పథకాలు అందేవి కావన్నారు. తాను చేసే ఓ మంచి ప్లాట్‌ఫామ్‌గా భావిస్తున్నారన్నారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి విజన్ కలిగిన నాయకుడని ఆత్మకూరు అభివృద్ధి కోసం గ్రామ గ్రామానికి తిరిగి ప్రత్యేక మేనిఫెస్టో తయారు చేశారనిన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, జీసెస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, నాగులపాటి ప్రతాపరెడ్డి, ఐ వి రమణారెడ్డి, బొమ్మిరెడ్డి తారక్‌నాథ్ రెడ్డి, నోటికి వినయ్‌కుమార్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తదితరులున్నారు.

వేసవిలో సూచనలు పాటించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మాట్లాడుతున్న ఎంఇఒ మస్తాన్‌వలీ

వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులు ఇచ్చే సూచనలను విద్యార్థులు పాటించాలని ఎంఇఒ-1 షేక్.మస్తాన్ వలీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 24 నుండి జూన్ 11 వరకు అన్ని యాజమాన్యాల లోని పాఠశాలలకు వేసవి సెలవులు ఇచ్చినట్లు, ఈ వేసవి సెలవుల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు ఎండల బారిన పడకుండా వీలైనంతవరకు ఇంట్లోనే ఉంటూ ఆరోగ్యంగా ఆనందదాయకంగా ఉండాలన్నారు. అన్ని పాఠశాలలోని ఉపాధ్యాయులు ఈరోజు విద్యార్థులకు లైబ్రరీ బుక్స్ అందజేసి వేసవి సెలవుల్లో వారి అభ్యసన పఠన సామర్థ్యాలు మెరుగుపడే విధంగా తగు సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. వేసవి సెలవుల దృష్ట్యా అన్ని యాజమాన్యాలలోని పాఠశాలలో ఎటువంటి తరగతులు నిర్వహించిన ప్రభుత్వ నిబంధన మేరకు శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా వేసవి సెలవుల్లో విద్యార్థులు బయట తిరగకుండా, ఈతకు నీటి గుంతలు బావులు దగ్గరకి వెళ్లకుండా ఉండేటట్లు తగు సూచనలు ఇచ్చి విద్యార్థుల తల్లిదండ్రులకు చరవాణి ద్వారా తెలపాలన్నారు.

చెక్‌పోస్ట్ వద్ద ఆర్‌డిఒ తనిఖీలు

ప్రజాశక్తి-మర్రిపాడు

తనిఖీలు నిర్వహిస్తున్న ఆర్‌డిఒ మధులత

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో ఆత్మకూరు ఆర్‌డిఒ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధులత, మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నగదు నగలు తగిలిస్తే సీజ్ చేస్తామన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్లొద్దని పెద్ద మొత్తంలో నగదు ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. సిఐ వేణుపలు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

కేంద్ర బలగాల కవాతు

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-కావలి : కావలి 1వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం సిఐ రాజేష్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిం చారు. రానున్న ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతి భద్రతలు కాపాడే క్రమంలో ఈ కవాతు నిర్వహిస్తున్నామని పోలీస్ అధికా రులు తెలిపారు. ఈ కవాతు స్థానిక పెండెం సోడా సెంటర్ నుండి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్, మానస సినిమా హాల్ సెంటర్ల వరకు, ఆముదాలదిన్నెలోనూ నిర్వహించారు. కవాతులో స్టేషన్ సిబ్బందితో పాటు 60మంది కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

'పుస్తకం - ప్రాధాన్యత' సదస్సు

ప్రజాశక్తి-కావలి

ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక జవహర్ భారతి డిగ్రీ కళాశాల ఆవరణంలోని టెంపోయ్ గ్రంథాలయం లో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజగోపాల్ రెడ్డి అధ్యక్షతన "పుస్తకం-ప్రాధాన్యత" అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నానాటికీ తరిగి పోతున్న పుస్తక పఠనాభిలాషను పెంపొందించాలనే ఆలోచనతో యునెస్కో వారు ప్రతి యేటా ఏప్రిల్ 23వ తేదీని అంతర్జాతీయ పుస్తక దినోత్సవంగా జరపాలని పిలుపునిచ్చారని తెలిపారు. బాల్యం నుండే పుస్తకాలు చదివే అలవాటు, కమ్యూనికేషన్ స్కిల్స్ అలవడితే, లక్ష్యాన్ని చేరుకోగలరని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన హిస్టరీ విభాగాధిపతి డాక్టర్ జె.కృష్ణప్రసాద్‌బాబు మాట్లాడుతూ క్రమం తప్పకుండా పుస్తకాలు చదివే అలవాటు ఉన్న విద్యార్థి జీవితంలో క్రమశిక్షణతో కోరుకున్న లక్ష్యాలను చేరుకుంటారని తెలిపారు. ఉదాహరణ కు జెబి కాలేజీలో (2010-13) చదివిన ఉదయ



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ రాజగోపాల్ రెడ్డి

కృష్ణారెడ్డి పట్టుదలతో ప్రతి నిత్యం గ్రంథాలయాన్ని సందర్శించేవాడని, ఆ అలవాటు వల్లే ఆయన సివిల్స్‌లో టాపర్‌గా నిలిచాడని ఉదాహరించారు. జె.బి. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్తేర్ బ్యూలా మాట్లాడుతూ ఇంటర్నెట్ ఈ బుక్స్, సెల్‌ఫోన్లు ఎన్ని వచ్చినా కూడా పుస్తకాలకు ప్రత్యామ్నాయం కాబోవని అన్నారు. విద్యార్థులందరూ కళాశాలస్థాయి నుండే పుస్తక పఠనాభిలాషను పెంపొందించు కోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు, మేరీ గ్రేస్, వి.మల్లిక, లైబ్రేరియన్ డాక్టర్ డి.వెంకట్రావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని సదస్సును జయప్రదం చేశారు.

టిడిపిలోకి 'మెట్టుకూరు'

ప్రజాశక్తి-కలిగిరి

'మెట్టుకూరు'కు కండువా కప్పుతున్న లోకేష్

ఉదయగిరి నియోజకవర్గంలో వైసిపికి బిగ్‌షాక్ తగిలింది. ప్రజానేత రాజన్న దళం అధినేత నియోజకవర్గ ప్రజలకు సుపరిచితులు, ప్రజల పక్షపాతి మెట్టుకూరు చిరంజీవి రెడ్డి వైసిపి సభ్యత్వానికి, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పదవికి మంగళవారం రాజీనామా చేశారు. రాజీనామా లేఖను రాష్ట్ర పార్టీ కార్యాలయానికి పంపించారు. అనంతరం ఉదయగిరి నియోజకవర్గం ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ సూచనల మేరకు ఆయన తమ్ముడు కాకర్ల సునీల్ ఆధ్వర్యంలో మంగళగిరిలోని యువనేత నారా లోకేష్ బాబు క్యాంపు కార్యాలయంలో లోకేష్ బాబు సమక్షంలో మెట్టుకూరు చిరంజీవి రెడ్డి ఆయన అనుచరుడు మాలేపాటి వెంకట్ టిడిపిలో చేరారు. వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా లోకేష్ బాబు పార్టీలోనికి ఆహ్వానించారు. పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తన రాజకీయ భవిష్యత్తు తాము చూసుకుంటా మని లోకేష్ బాబు అభయమిచ్చారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ చిరంజీవి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా రాజన్న దళం అధినేత మెట్టుకూరు చిరంజీవిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఆయనపై అభిమానంతో రాజన్న దళం పార్టీని స్థాపించి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలను చైతన్య పరిచానని, ఆయన తనయుడికి అండగా ఉండాలని రాజన్నదళం పార్టీని వైసిపిలో విలీనం చేశానన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవను గుర్తించి తనకు సముచితక స్థానం కల్పించి సహాయం చేశారు. కానీ మొదలే వెనుకబడిన, మెట్ట ప్రాంతమైన తమ ఉదయగిరి నియోజకవర్గం గడచిన ఐదేళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోక ఇంకా వెనుకబడి పోయిందన్నారు. దానికి కారణం ప్రభుత్వంతో పాటు ఉదయగిరి నియోజకవర్గం సుదీర్ఘకాలం ఒకే కుటుంబానికి చెందిన వారు పరిపాలనలో ఉండడం మరీ ఈ ఐదేళ్ల కాలంలో మరింత దయనీయ స్థితికి చేరిందని తెలిపారు. ప్రభుత్వంలో ఉండి కూడా ప్రజలకు ఎలాంటి సహాయ సహకారం అందించలేక ఈ 5 సంవత్సరాలు మనోవ్యధకు గురయ్యామన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఉదయగిరి నియోజకవర్గంలో తన సొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న కాకర్ల సురేష్ సేవాభావాన్ని గుర్తించి, తన వల్ల కాకపోయినా కనీసం తన ప్రాంత ప్రజలకు మంచి జరగాలంటే ఇలాంటి సేవాభావం కలిగిన వ్యక్తులు రాజకీయాలకు అవసరం అని భావించి టిడిపిలో చేరామన్నారు. ప్రజాసేవలో ఉన్న టిడిపి ఎంఎల్ఎ, ఎంపి అభ్యర్థులైన కాకర్ల సురేష్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలకు తన మద్దతు ప్రకటించాలని నిర్ణయించుకున్నానని తెలియజేశారు. ప్రజాసేవలో ఒకే భావ సారూప్యత కలిగిన వీరిద్దరి నాయకత్వంలో ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి జరిగి తీరుతుందన్నారు.

మాట్లాడుతున్న మాలకొండారెడ్డి

ప్రపంచ పుస్తక దినోత్సవం

ప్రజాశక్తి-కావలి

ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా మంగళవారం కావలి నారాయణ ఎన్.సి.ఎస్. పాఠశాలలో పుస్తక పఠనం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులలో గ్రంథాలయం సందర్శించి పుస్తకాలు చదివి, సంపాదించిన జ్ఞానం విలువైన జీవితం గురించి తెలుసుకోండి అని తెలిపారు. కావలి శాఖ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయం సందర్శించి పుస్తక పఠనం ద్వారా జ్ఞానసంపద పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలుగు ధ్యానపీఠం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రానున్న ఐదేళ్లలో అభివృద్ధిపై దృష్టిసారిస్తామని నెల్లూరు రూరల్ వైసిపి అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కొండ్లపూడిలో భారీ బైక్ ర్యాలీ, రోడ్ షో వైసిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాలకు అపూర్వ స్వాగతం పలికారు.తాను నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా బాధ్యతలు తీసుకున్న ఏడాది కాలంలో ఎక్కడ కూడా రౌడీయిజం, దౌర్జన్యం, అరాచకాలు, అక్రమాలు లేకుండా అంచె వేయడం జరిగిందని వర్తల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలకు సుపరిపాలన అందించడమే తన లక్ష్యమని

ప్రచారంలో ఆదాల ప్రభాకర్‌రెడ్డి

వైసిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు రూరల్ మండలం కొండ్లపూడి గ్రామంలో సోమవారం నెల్లూరు రూరల్ వైఎస్‌ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచార రోడ్ షో కు అపూర్వ స్పందన లభించింది. వివాదారహితులు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి కొండ్లపూడి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు ఘన స్వాగతం పలికారు. వందలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎన్నికల రోడ్ షోకు హాజరయ్యారు. అంతకుముందు కొండ్లపూడి గ్రామ వైఎస్ఆర్సిపి యువ నాయకులు, కార్యకర్తలు వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రోడ్ షోకు వందలాదిమంది గ్రామస్తులు స్వచ్ఛందంగా పాల్గొని స్వాగతం పలికి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి టాప్ లేని జీపుపై నుండి స్థానిక ప్రజలు ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని తూ.చా తప్పకుండా అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని గుర్తు చేశారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా పేద పిల్లలకు అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో కూడిన విద్యను అందించిన ముఖ్యమంత్రి కూడా వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. తాను ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న కేవలం 9 నెలల్లోనే రూ.150 కోట్లకు పైబడి నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివద్ధి చేయడం జరిగిందని వైఎస్ఆర్‌సిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి తెలిపారు.

ప్రజలకు కరెంటు బిల్లుల షాక్..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత 9 సార్లు కరెంటు ఛార్జీలు పెంచి, సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం మోపి బిల్లులు ముట్టుకుంటేనే షాక్ కొడుతున్నాయని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పెంచిన కరెంటు బిల్లులు తగ్గిస్తామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. 26వ డివిజన్‌లో మంగళవారం ఆయన ఎన్నికల

మాట్లాడుతున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు అష్ట కష్టాలు పడ్డారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ప్రజాపాలన అందిస్తామన్నారు.ఉమ్మడి ప్రభుత్వం వస్తే వృద్ధులకు, వితంతువులకు 4000 పెన్షన్ అందిస్తారని, వచ్చే తెలుగుదేశం ప్రభుత్వంలో వాలంటీర్ల వ్యవస్థ ద్వారానే ఇంటింటికి పెన్షన్లు అందిస్తామన్నారు. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. ఈ కష్టాలు పోవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, ప్రజలకు అందుబాటులో లేని వ్యక్తులకు ఓటు వేయొద్దని, నిత్యం మీ కోసం అందుబాటులో ఉండే తనను దీవించాలని ప్రజలను కోరారు.గత ఐదేళ్లగా ఇబ్బందుల్లోని ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో ఉందన్నారు.టిడిపి సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రత్యేకించి మహిళలకు ఎంతో మేలు జరగనుందని, వచ్చే నెల 13వ తేదీ జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం

ప్రజాశక్తి-నెల్లూరు: 5 వ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం కొండాయపాలెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో మంగళవారం విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల చేత కేక్ కట్ చేసి మాట్లాడుతూ చిన్న పిల్లలు తమకు ఊహ వచ్చినప్పటి నుంచి భుజంభుజం కలిపి ఆడుకున్నారు..కలిసి మెలిసి చదువుకున్నారు.. పాటలు పాడుకున్నారు..ప్రేమగా మసలు కున్నారు.ఒకటి నుంచి తరగతి వరకు చదువుకున్నారు. ఇక ఆరో తరగతికి వెళ్లనున్నారు. ఇటువంటి కార్యక్రమాలు పాఠశాలలో చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్, రాశి, విద్యార్థులు పాల్గొన్నారు

సమస్యల ఊబిలో ప్రజలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: సమస్యల ఊబిలో కోవూరు నియోజకర్గ ప్రజలు ఉన్నారనీ వేమిరెడ్డి నీలిమా పేర్కొన్నారు. మంగళవారం మండలం లోని రావూరు కండ్రిగలో వేమిరెడ్డి నీలిమారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టోను వివరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల ఊబిలో కోవూరు నియోజకవర్గ ప్రజలు ఉన్నారని ఎన్నికల అనంతరం సమస్యలన్నింటినీ పక్కా ప్రణాళికతో ఆ సమస్యలను పరిష్కరి స్తామన్నారు. ముఖ్యంగా మానవ జీవనానికి దోహదపడే నీరు, నివాసం వంటి ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మునగాల రంగారావు, కైలాసం ఆదిశేషారెడ్డి, రామచంద్రయ్య, బిజెపి నాయకులు కైలాసం శ్రీనివాసులరెడ్డి, నెల్లూరు రవీంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లు మూకుమ్మడి రాజీనామా

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని ఇస్కపాలెం గ్రామానికి చెందిన వలంటీర్లు బుధవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులకు, వితంతువులకు, వికలాం గులకు తాము అందిస్తున్న సేవలు దేశ వ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నాయని తెలిపారు. వలంటీర్ వ్యవస్థ దిగ్విజ యంగా కొనసాగడంతో ప్రతిఒక్కరూ ప్రశంసలు కురిపించారన్నారు. అంతటి అ మూల్యమైన సేవలు అందిస్తున్న త

రాజీనామా పత్రాలు చూపుతున్న దృశ్యం

మపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన నాయకులు పవన్ కళ్యాణ్, నారా లోకేష్ చేసిన అనుచిత వ్యాఖ్యలు తమను తీవ్ర మనస్థాపానికి గురిచేశాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకా కుండా ప్రస్తుత ఎన్నికల కోడ్ నేపథ్యంలో వలంటీర్లపై ప్రతిపక్షాలు ఈసీకి ఫి ర్యాదు చేసి తమ సేవలకు అడ్డు కట్ట వేశారని వారు విమర్శించారు. దాంతో అనేకమంది వృద్ధులు సచి వాలయానికి వెళ్లి పెన్షన్ తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల్లో ప్రజలు మె చ్చిన జగన్ మోహన్ రెడ్డిని మరో సారి ముఖ్యమంత్రిని చేసే అమూ ల్యమైన అవకాశం తమకు దక్కింద ని తెలిపారు. తమ రాజీనామా పత్రాలను వలంటీర్లు ఎంపిడిఓ శివకుమారి, ఉమా మహేశ్వరి, కాయల చాముండే శ్వరి,శ్రావణి, ఈగ శేషయ్య,ఇనమా ల కీర్తి,ప్రసన్న, తదితరులు ఎంపిడిఓకు అందజేశారు.

సర్వేపల్లిలో మూడు నామినేషన్లు

ప్రజాశక్తి-వెంకటాచలం

సర్వేపల్లి నియోజకవర్గానికి మంగళవారం మూడు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసు తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ (బి.ఎస్.పి) అభ్యర్థిగా ప్రసాద్ జానకి, బహుజన సమాజ్ పార్టీ (బి.ఎస్. పి) అభ్యర్థిగా బిరదవోలు మస్తానయ్య, యంగ్ సీనియర్ రిచ్ కామన్ పీపుల్ కింగ్స్ పార్టీ (వైయస్సార్ సీపీకేపి) అభ్యర్థిగా కురుపాటి విజయ్ బాబు నామినేషన్లు దాఖలు చేశారు.

ఎంఎల్ఎను కలిసిన జాన్‌భాస్కర్

ప్రజాశక్తి-అనంతసాగరం

మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో ఆత్మకూరు ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్‌రెడ్డిని, ఊరిబిండి ప్రభాకర్ రెడ్డిని నెల్లూరులో రాష్ట్ర వైసిపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ కమిటీ సెక్రెటరీ, కింగ్ జీసస్ ఫర్సుల్ మినిస్ట్రీస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పాస్టర్ పల్లాపు జాన్ భాస్కర్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాన్ భాస్కర్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన విక్రమ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి క్రిస్టియన్ మైనారిటీ తరుపున జిల్లాలో వైసిపి నాయకుల గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా తిరిగి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని తిరిగి మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. ప్రతి ఒక్కరూ వైసిపికి సహకారం అందించి మే 13న జరిగే ఎన్నికల్లో వైసిపి అత్యధిక సీట్లు గెలుపునకు కృషి చేస్తామని విక్రమ్ రెడ్డి మరల గెలిపిస్తామని మాట ఇచ్చేందుకు వచ్చామన్నారు. కార్యక్రమంలో వైసిపి మాజీ ఎంపిటిసి గుండుబోయిన వెంకట రమణయ్య, పామూరు వెంకట రమణయ్య, అనంతసాగరం మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ సంపత్ కుమార్, పాస్టర్ ఇస్సాకు, పాస్టర్ కె.కిరణ్ కుమార్, ఆది నారాయణ పాల్గొన్నారు.

విద్యపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-కోవూరు

ప్రతి ఒక్కరూ బాల్యం దశ నుంచే విద్య పట్ల క్రమశిక్షణతో దృష్టి సారించి మక్కువ చూపి ఎదగాలని వైసిపి సీనియర్ నాయకులు పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి అన్నారు. పడుగుపాడు పంచాయతీ పరిధిలో గల ఎంపీపీ స్కూల్ వార్షికోత్సవ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఎంఇఒ చెంచు లక్ష్మీ మాట్లాడుతూ అవసరమైన చర్యలు వెంకటేశ్వర్లు చేపట్టడం అభినందనీయమన్నారు గతంలో ఈ వెంకటేశ్వర్లు దంపతులు స్కూల్‌కు కావలసిన ఏర్పాట్లు విద్యార్థులకు పరికరాలను ఆయన సొంత నిధులతో చేయూత నిచ్చి బాసటగా నిలిచారని అమె కొనియాడారు. పాఠశాల చిన్న గదిలో ఉండటంతో చూసి చలించి పోయిన వెంకటేశ్వరరావు నూతన భవన నిర్మాణం చేపట్టారు. కేవలం వ్యాపారమే కాకుండా ఆయన ద్వారా దాదాపు 20 మంది పేద విద్యార్థులు విద్య నేర్పించడం అందుకు ఆయన వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుం దన్నారు.అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో ఆయన కుమారుడు, కుమార్తె, నరేంద్ర సాహితీ తోపాటు పలువురు వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు .ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లి బిఎస్‌పి అభ్యర్థి నామినేషన్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: సర్వేపల్లి నియోజకవర్గం అసెంబ్లీ బహుజన సమాజ్ పార్టీ (బిఎస్‌పి) అభ్యర్థి జానకి ప్రసాద్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. జానకి ప్రసాద్ బహుజనులతో కలసి వెళ్లి తన నామ పత్రాలను రిటర్నింగ్ ఆఫీసర్‌కు అందజేశారు. జానకి ప్రసాద్ ప్రధాన పార్టీలకు తీసిపోని రీతిలో జానకి ప్రసాద్ అట్టహాసంగా తన నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా జానకి ప్రసాద్ మాట్లాడుతూ ప్రధాన పార్టీలన్నీ అగ్ర వర్ణాలకు చెందిన వారికే టికెట్లు ఇస్తున్నాయన్నారు. బిఎస్‌పి మాత్రం మెజారిటీ ఓటర్లు ఉన్న అణగారిన వర్గాలకే టికెట్ ఇస్తుందని తెలిపారు. అందుకు తానే నిలువెత్తు నిదర్శనం అని పేర్కొ న్నారు. ప్రధాన పార్టీలకు ఏమాత్రమూ తగ్గని రీతిలో బిఎస్‌పి ఈ ఎన్నికల్లో దూసుకు పోతుందని చెప్పారు. కార్యక్రమంలో బిఎస్‌పి ప్రతినిధులు మట్టి రామచం ద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో 42కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-వెంకటాచలం: వేదయపాలెంలోని సోమిరెడ్డి కార్యాలయంలో మంగళవారం మండలంలోని సర్వేపల్లి,ఎర్రగుంట,వడ్డీపాలెం గ్రామాల నుంచి 42 కుటుంబాలు సోమిరెడ్డి సమక్షంలో వైసిపి నుంచి టిడిపిలో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి టిడిపిలో ఆహ్వానించారు.అనంతరం మాట్లాడుతూ వైసిపి కీలక నాయకులు క్రియాశీలక కార్యకర్తలందరూ స్వచ్ఛం దంగా వచ్చి టిడిపిలో చేరిపోతున్నారన్నారు. ఎన్నికల దగ్గరపడే కొద్ది వైసిపి నుంచి టిడిపిలో చేరికలు ఉప్పెనెల కొనసాగుతున్నా యన్నారు.

సంక్షేమంతో పాటు అభివృద్ధి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: సంక్షేమంతో పాటు అభివృద్ధి జరగాలంటే టిడిపి అధికారంలోకి రావాలని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలం లోనిజగదేవిపేట గ్రామంలో కోవూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదేవిపేట గ్రామస్తులు ప్రశాంతిరెడ్డికి గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఘన స్వాగతం పలికిన జగదేకపేట గ్రామస్తులకు, టిడిపి నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. సామాన్యులకు సంక్షేమాలతో పాటు అభివృద్ధి చెందాలంటే టిడిపి ప్రభుత్వం రావాలన్నారు. తమ దృష్టికి వచ్చిన జగదేవిపేటలోని సమస్యలన్నింటిని ఎన్నికల అనంతరం పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ప్రతి గ్రామంలో యువతకు స్పోర్ట్స్ గ్రౌండ్ ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి, వేళ్ల హరినాయుడు, వేళ్ల మౌర్య నాయుడు, కూకటి వెంకటేశ్వర్లు రెడ్డి, బిజెపి నేత సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

దాయాదులు ఇంటూరి నాగేశ్వరరావు, రాజేష్‌తో ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి

దాయాదుల మధ్య సయోధ్య..

ఎంపి అభ్యర్థి 'వేమిరెడ్డి' ప్రత్యేక చొరవ ఫలితం

ప్రజాశక్తి - కందుకూరు : కందుకూరు టిడిపి నియోజకవర్గ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాగేశ్వరరావు, ఇంటూ రాజేష్ మధ్య ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సయోధ్య కుదిర్చారు. వారిద్దరిని ఏకం చేశారు. ఈ సందర్భంగా వారితో కలిసి వేమిరెడ్డి మధ్యలో ఉండి తీయించుకున్న ఫోటో సోషల్ మీడియాలో చక్కెర్లు కొడుతోంది. నిన్నటిదాకా పచ్చిగడ్డి వేస్తే బగ్గుమనె నాగేశ్వరరావు, రాజేష్‌ను కలిపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఒకటి చేయడం గురించి పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. రాజేష్, నాగేశ్వరరావు వర్గీయులు ఇంటూరి రాజేష్ కార్యాలయం వద్ద ఆ ఆసక్తికర సంఘటన చూసేందుకు పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు.

'బుర్రా' నామినేషన్‌కు తరలిరండి :వైసిపి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : నేడు ఉదయం కందుకూరులో వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ నామినేషన్ కార్యక్రమం ఉంటుందని ఆ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పరిటాల వీరా స్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలం లోని జెడ్‌పిటిసిలు, ఎంపిపి, మండల జెసిఎస్ కన్వీనర్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వైసిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానుల, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

లింగసముద్రం మండలంలో..

'ఇంటూరి' నామినేషన్‌కు తరలిన తెలుగు తమ్ముళ్లు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :

కందుకూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు మంగళ వారం కంద ుకూరులో నామినేషన్ వేసిన సందర్భంగా మండలంలోని తెలుగు తమ్ముళ్లు మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం ఆధ్వర్యంలో తరలి వెళ్లారు.పరిటాల భాస్కర్ కొంక రమేష్, వలేటి మధు వంశీ వీరమాసు అంజియా గుత్తా కొండయ్య కామినేని అశోక్ మంచాల మాధవరావు మంచాల వీరయ్య కొండలరావు సుబ్బారెడ్డి ఆంజనేయులు ఉన్నారు.

లింగసముద్రం :కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు నామినేషన్ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. మంగళవారం పెద్దపవని గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య ఆధ్వర్యంలో టిడిపి నాయకులు సయ్యద్ నాయబ్ రసూల్, రామిశెట్టి మాలకొండయ్య, షేక్ రఫీ, ధనము మధు, నాయ కులు,కార్యకర్తలు నామినేషన్ కార్యక్ర మానికి భారీగా వెళ్లారు. లింగసముద్రం నుండి పలు వాహనాలను ఏర్పాటు చేసుకొని నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లారు.

ఓవైపు మండుటెండ..మరోవైపు ఎర్రజెండా..!

సిపిఎం భారీ ర్యాలీ - మూలం రమేష్ నామినేషన్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఒక వైపు భానుడు భగ..భగ మంటున్నా వస్తున్నా...ఎదరక, బెదరక ఎర్రజెండా పట్టుకొని సిపిఎం కార్యకర్తలు భారీగా తరలొచ్చారు. ఉదయం 8 గంటలకే ఎండతీవ్ర కనిపించింది, జనం భయటకు రావడానికే భయపడిపోతున్నా ఎర్రజెండా చేతబూని నెల్లూరు నగరం వైపు కదిలారు. ఉదయం 9 గంటలకే నగరంలోని ఎబిఎం కౌంపౌండ్ ప్రాంతం కిక్కిరిసిపోయింది.. జిల్లా వ్యాపితంగా పెద్ద ఎత్తున ఆపార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.. నెల్లూరు నగరం నుంచి సిపిఎం అభ్యర్థిగా పోటీచేస్తున్న మూలం రమేష్ నామినేషన్ కార్యక్రమానికి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి. రమాదేవి. కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కొప్పోలు రాజు హాజరయ్యారు. అక్కడ బహిరంగ సభ అనంతరం 11 గంటలకు ర్యాలీ ప్రారంభమైంది. మండుటెండ మాడు పగులకొడుతున్నా లెక్క చేయకుండా సిపిఎం జెండా పట్టుకొని వృద్ధులు, మహిళలు, పసి బిడ్డల తల్లులు.. యువకులు ముందుకు నడిచారు. సిపిఎం

నెల్లూరు నగరంలో సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ నామినేషన్ సందర్భముంగా భారీ ర్యాలీ దృశ్యం

అభ్యర్థిని గెలిపించాలి...ఇండియా ఫ్రంట్ అభ్యర్థులను ఆదరించాలంటూ నినదించారు. ఎబిఎం కాంపౌండ్ నుంచి సుందరయ్య బొమ్మ, గాంధీబొమ్మ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. సుందరయ్య, అంబేద్కర్‌కు పూలమాల వేశారు. వైసిపి, టిడిపి సభలు, సమావేశాలు, నామినేషన్లు అంటే లక్షలు ఖర్చుపెట్టి జనమీకరణ చేస్తూ, నానా హంగమా చేసే నేతలను చూసిన జనం. మండెటెండలో సొంత ఖర్చులతో ఇలా ఎండలను సైతం లెక్క చేయకుండా ర్యాలీ, బహిరంగ సభల్లో పాల్గొన్న సిపిఎం నేతలు, కార్యకర్తలను ఆసక్తిగా గమనించారు.. వారి నిబద్ధతను చూసి ఆశ్చర్యపోయారు. ఇంకా ఇలాంటి వారు ఉన్నారంటూ చర్చించుకున్నారు. అనంతరం కార్పోరేషన్ కార్యలయంలో మూలం రమేష్ నామినేషన్ దాఖలు చేశారు....

మలేరియా నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

అనాఫిలిస్ అనే దోమ కాటుతో మలేరియా వస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య తెలిపారు.నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిఎంహెచ్ఓ ఛాంబర్‌లో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ముందుగా మలేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కలించేందుకు రూపొం దించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మలేరియా వ్యాధి అనాఫిలిస్ దోమల కాటుతోనే వస్తుందని, దాని లక్షణాలు చలి, వణుకుతో కూడిన జ్వరం వంటివి ప్రధానమైనవన్నారు. ఈ వ్యాధి నివారణకు వైద్య

పోస్టర్ ఆవిష్కరిస్తున్న డిఎంహెచ్‌ఒ

చికిత్సలు తీసుకోవాల్సి ఉంటుందని, చికిత్సలు తీసుకోకుండా అజాగ్రత్తగా వ్యవ హరించడం వల్ల నెలల తరబడి బాధపడాల్సి ఉంటుందన్నారు. ఈ వ్యాధి వర్షాకాలంలో, ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటం, గుంటలు, తొట్టేల్లో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండటం వల్ల దోమల సంతతి పెరిగే ందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి షేక్ ఖాదరవలి, డిఎంఒ డాక్టరు హుస్సే న్మ్మ,దయాకర్ ప్రసాద్, ఎఎంఒ నాగార్జున, డెమో శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రతిభ

ప్రజాశక్తి -ఉలవపాడు

ప్రభుత్వ పాఠశాలలో చదివిన పది విద్యార్థులు ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. మండల పరిధిలో 10 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, రెండు ప్రయివేటు ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ రావు తెలిపారు. వీరేపల్లి మోడల్ పాఠశాలకు చెందిన విద్యార్థిని షేక్.నస్రీన్ 587/600 మార్కులు సాధించి మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. రామాయపట్నం ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థిని కె.నిహిత్ సిద్ధార్థ రెండో స్థానంలో నిలిచారు. భీమవరం ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థిని కె. చందన 574/600మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచారని పేర్కొన్నారు.ఉలవపాడు ఉన్నత పాఠశాల 529/600 మార్కులు, కరేడు కరేడు ఉన్నత పాఠశాల 562/600 మార్కులు, చాకిచెర్ల ఉన్నత పాఠశాల 540/600, పెద్దపట్టపుపాలెం పాఠశాల 553/600, కే జీ బీ వీ పాఠశాల 520/600 ,ఏపీటీ డబ్ల్యూ ఆర్ ఎస్ బాయ్స్ 473/600 ,ఏపీ టీ డబ్ల్యూ ఆర్ ఎస్ గర్ల్స్ 545/600, మార్కులతో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. రెండు ప్రయివేటు హైస్కూళ్లలో శ్రీ సాయి విద్యార్థిని టి హిమశ్రీ 596/600 మార్కులతో రాష్ట్రస్థాయిలో టాప్ ర్యాంకు సాధించారు. సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థిని పి. అమీనా ఆశ590/600 మార్కుల సాధించి పాఠశాల ప్రతిష్టను నిలబెట్టారు. ప్రసాద్ రావు, ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలకు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాలు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థుల విజయం

ప్రజాశక్తి -ఉలవపాడు

సెయింట్ జోసెఫ్ హై స్కూల్లో పదవ తరగతి ఫలితాల్లో పటాన్ అమీన్ ఆశ విద్యార్థిని 590, బండి జస్వంత్ విద్యార్థి 584, వడ్డే యశ్వి 573/600 మార్కులుల సాధించి విశేష ప్రతిభకనబరిచారు. 100 నూటికి నూరు శాతం ఉత్తీర్ణతో పాటు మండలంలో పాఠశాలకు గుర్తింపు తెచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నూరు శాతం ఉత్తీర్ణత సాధించినందుకు విద్యార్థులు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, అభినందనలు తెలిపారు.

అనూషా

బండి జస్వంత్

వి యస్వని

'పది'లో సత్తాచాటిన 'ఒవెల్' విద్యార్థులు

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : ఓవెల్ స్కూల్స్ విద్యార్థులు 10 వ తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. 600 కు గాను 595 మార్కులను హర్షిణీ అనే విద్యార్థిని సాధించిందని స్కూల్ యాజ మాన్యం వెల్లడించింది. 524 మంది విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని ఒవెల్స్ స్కూల్ చైర్మన్ అర్.వేణు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించింది. సిబ్బంది జిఎం మహదేవ్, జి.ఎం.శ్రీనివాస్, ఓవెల్ మోడ్రన్ స్కూల్ ప్రిన్సిపల్ యు రమణయ్యనాయుడు ఉన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం